# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 7 పేజీలు: 5 వెల: రూ.4/- మంగళవారం 26 ఆగస్టు 2025 ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

### ఢిల్లీ పోలీసులకే రోణ బాధ్యతలు అప్పగింత

న్యూఢిల్లీ, ఆగస్టు 25 (నమస్తే ఉదయం) ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమంత్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. సీఎం రేఖ గుప్తా సివిల్ లైన్స్‌లోని 'జన్ సున్‌వాయి' కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే.

# ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియా




- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన

..మిగతా 2లో



## కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

### సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు

### ఓయూ పర్యటనలో బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)


ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ

..మిగతా 2లో

# బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

### రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం

### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు



కరీంనగర్, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)

రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను

..మిగతా 2లో



## మోసం చేయండలో ఇద్దరూ ఇద్దరే

### ఉద్యోగాల పేరుతో మోడీ, రేవంత్ మోసం


### హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సీఎం

### కేటీర్ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు

..మిగతా 2లో



## కళంకితులెవరైనా రాజీనామా చేయాల్సిందే

### అనారోగ్య కారణాల వల్లే ధన్‌ఖడ్ రాజీనామా

### అమిత్ షా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)

ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు

..మిగతా 3లో

## మోదీ డిగ్రీ వివరాలు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు: ఢిల్లీ హైకోర్టు




న్యూఢిల్లీ, ఆగస్టు 25 (నమస్తే ఉదయం) ప్రధాని నరేంద్ర మోదీ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ వివరాలను వెల్లడించాలని 2016లో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు రద్దు చేసింది. జస్టిస్ సచిన్ దత్తా ధర్మాసనం తీర్పు వెల్లడించింది. దీంతో మోదీ డిగ్రీ వివాదంపై ఢిల్లీ యూనివర్సిటీ దాఖలు చేసిన వాదనను హైకోర్టు సమర్థించింది. వ్యక్తిగత విద్యార్హతల వివరాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావని, వాటిని బలవంతంగా వెల్లడించే పరిస్థితి లేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ప్రధాని మోదీ డిగ్రీ వివాదంపై నడుస్తున్న చట్టపరమైన పోరాటం ముగిసినట్టయింది. విచారణ సందర్భంగా ఢిల్లీ విశ్వవిద్యాలయం తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, డిగ్రీని కోర్టుకు చూపించవచ్చని, కానీ దానిని బహిరంగంగా బహిర్గతం చేయరాదన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు వెల్లడించలేమని ఆయన నొక్కిచెప్పారు. పిటిషనర్, ఆప్ కు చెందిన నీరజ్ శర్మ, సమాచార హక్కు చట్టం కింద డిగ్రీ వివరాలను కోరుతూ, ఒక ప్రభుత్వ సంస్థ అటువంటి సమాచారాన్ని దాచలేమని పేర్కొన్నారు. డిగ్రీ అనేది ప్రభుత్వ విషయమని, ప్రైవేట్ విషయం కాదని, విశ్వవిద్యాలయం తిరస్కరించడం ప్రజా ప్రయోజనాలను దెబ్బతీస్తుందని శర్మ వాదించారు. ఫిబ్రవరి 27న ఇరు పక్షాల వాదనలు నమోదు చే సుకున్న ధర్మాసనం ఆగస్టు 25 తుది తీర్పు వెల్లడించనున్నట్టు ప్రకటిచింది. ఈ మేరకు ఇవాళ జడ్జిమెంట్ ఇచ్చింది.

# ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియా

మొదటి పేజీ తరువాయి

వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన



కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ-లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ-అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.



## కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే



మొదటి పేజీ తరువాయి

చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది’ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

హైదరాబాద్, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)



సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు-కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.





## దర్యాప్తునకు సహకరించండి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

## గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు నివసించే చోటే పట్టాలు మంజూరు చేయాలి

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గంధం సుమన్**

కూకట్‌పల్లి, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)



కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలకు నివసించే చోటే పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ తాసిల్దార్ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజవర్గం ప్రాంతంలో గౌటాన్ బంజారా భూములు నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేసి జీవనో ఉపాధి కొరకు వలస వచ్చిన పేద కుటుంబాలకు జీవన ఉపాధి లేక అద్దె ఇంట్లో రెంట్లు చెల్లించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎక్కడైతే నివాసము ఉంటున్నారో అక్కడ నిరుపేదలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు బండి అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

మొదటి పేజీ తరువాయి

వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ- ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు- ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరీపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# కోర్టు ఆదేశాలతో ప్లాట్లు ఖాళీ చేయిస్తున్న అధికారులపై దాడి

**హాస్టల్ అసోసియేషన్ పేరుతో దాదాగిరీ చేస్తూ దాడులకు తెగబడుతున్న నిర్వాహకుడు**

**రెండు గంటల పాటు రోడ్డుపై రణరంగం**

**ప్లాట్ యజమాని తెలుపగలగొట్టిన హాస్టల్ నిర్వాహకుడు**


గాయపడిన పిచ్చే శ్వరరావు


సంఘటన గురించి వివరిస్తున్న లాయర్లు

శేరిలింగంపల్లి: ఆగస్టు 25( నమస్తే ఉదయం)కోర్టు అధికారులు న్యాయవాదిపై దౌర్జన్యం చేయడంతో పాటు ప్లాటు యజమానులను శితకబాది తలలు పగలగొట్టిన సంఘటన గచ్చిబౌలి పోలీసుల పరిధిలోని వినాయక నగర్ లో జరిగింది. రెండు గంటల పాటు రోడ్డుపై రణరంగం జరుగుతున్న 100 కి కాల్ చేస్తే వచ్చిన పోలీసులు కనీసం పట్టించకపోవడం గమనార్హం. గత నాలుగు సంవత్సరాల నుండి ప్లాట్లు ఖాళీ చేయకుండా యజమానులను నాన్న ఇబ్బంది పెడుతున్న హాస్టల్ నిర్వాహకుడు కోర్టు అధికారుల సమక్షంలో ప్లాట్లు ఖాళీ చేయాలని ఆదేశించింది. అందులో భాగంగా ప్లాట్ యజమానులైనా పిచ్చి ఈశ్వరరావు, రజిని, సురేష్ లు కోర్టు అధికారులను తీసుకుని వెళ్లి ప్లాట్లు ఖాళీ చేయాలని హాస్టల్ నిర్వాహకుడిని కోరారు. హాస్టల్ నిర్వాహకుడు వచ్చిన అధికారులపై తిరగబడి దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో పిచ్చేశ్వరరావు, రజిని సురేష్ తో పాటు న్యాయవాది శ్రీకాంత్ బలమైన గాయం తగిలాయి. మధ్యాహ్నం మూడు గంటల కోర్టు అధికారులు న్యాయవాది ప్లాట్ యజమానులు అపార్ట్మెంట్ దగ్గరికి వెళ్లారు. కోర్టు ఆదేశాల ప్రకారం హాస్టల్ రూములుగా వినియోగిస్తున్న ప్లాట్లను ఖాళీ చేయాలని కోరారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంని వినాయక నగర్ కోడూరు మెన్షన్ అపార్ట్మెంట్ ని నెక్స్ జెన్ నిర్మాకుడు అమర్నాథ్ రెడ్డి కిరాయికి హాస్టల్ నడుపుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కనీసం కిరాయి ఇవ్వకుండా కోర్టులు చూటు తిప్పతు నానాఇబ్బంది పెడుతున్నాడని వాపోయారు. తమ ప్లాట్లు ఖాళీ చేయమని కోర్టు ఆదేశించిన పట్టించుకోకపోవడంతో మరోమారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం కోర్టు అధికారుల సమక్షంలో ఖాళీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీంతో న్యాయవాది తోపాటు కోర్టుఅధికారులను పంపించడం జరిగింది. తమ ప్లాట్లును ఖాళీ చేస్తున్న సమయంలో హాస్టల్ నిర్వాహకుడు తన అనుచరులతో తమపై దాడి చేశాడని బాధితులు గచ్చిబౌలి పోలీసుల బాధితులు పీర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారమే తమ ప్లాట్లను ఖాళీ చేయిస్తుంటే అమర్నాథ్ అనే వ్యక్తి దౌర్జన్యానికి దిగి తమ తమపై దాడి దిగాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా కోర్టు వివాదంలో ఉన్న హాస్టల్ అపార్ట్మెంట్ యజమానులు హాస్టల్ నిర్వాహకుడి మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. అపార్ట్మెంట్లో మొత్తం 22 ఫ్లాట్లలో మహిళ హాస్టల్ నివసిస్తుండగా, వాటిలో 9 ఫ్లాట్లు వెంటనే ఖాళీ చేయాలని గచ్చిబౌలి పోలీసులు కోర్టు గతంలో ఆదేశాలివ్వడం జరిగింది. ఈరోజు మరో మూడు ప్లాట్లు ఖాళీ చేయాలని కోటా దేశాలు ఇవ్వడంతో అధికారులు వచ్చి ఖాళీ చేయమని అడగగా కోర్టు అధికారులతో పాటు తమపై దాడి దిగి నట్లు బాధితులు చెప్పారు. కోర్టు అధికారులు న్యాయవాది ప్లాటు యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునే గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కొండాపూర్‌లో రేవ్ పార్టీ ఆరుగురు అరెస్టు


ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న డీసీపీ, ఇతర అధికారులు


రేవు పార్టీలో పాల్గొన్న నిందితులు



తెలంగాణ ఈగల్ బృందం
గచ్చిబౌలి పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

**10 లక్షల విలువ చేసే డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.**

శేరిలింగంపల్లి : ఆగస్టు 25 ( నమస్తే ఉదయం ) మాదకద్రవ్యాల వినియోగంపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిన డ్రగ్స్ కు బానిస అయిన వాళ్ళు అడ్డదారులలో తెచ్చుకుని వినియోగిస్తు ఉన్నారు. పబ్బు కల్చర్ కారణంగా నగరంలో డ్రగ్స్ వినియోగం పెరిగిపోతుంది. కఠినమైన చట్టాలు తెచ్చిన వినియోగదారులు సప్లై చేసే వాళ్ళు ఇలాంటి భయం లేకుండా మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూనే ఉన్నారు. తాజాగా గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని కొండాపూర్ రాజేశ్వరి నిలయం సర్వీస్ అపార్ట్మెంట్లో రేవ్ పార్టీ చేసుకుంటున్న ఆరుగురుని తెలంగాణ ఈగల్ బృందం గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి పది లక్షల విలువ చేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు మాదాపూర్ డిసిపి వినీత్ తెలిపారు. గచ్చిబౌలి డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను డీసీపీ వివరించారు. కొండాపూర్ రాజరాజేశ్వరి నిలయం సర్వీస్ అపార్ట్మెంట్లో రేవ్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తెలంగాణ ఈగల్ బృందం గచ్చిబౌలి పోలీసులు దాడి చేసి ఆరుగురు నిధులను అదుపులో తీసుకున్నారని చెప్పిన డీసీపీ డ్రగ్స్ సరఫరా చేసే రాహుల్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్టు వివరించారు. రాహుల్ బెంగుళూరు, గోవా, రాజమండ్రి నుండి డ్రగ్స్ తీసుకొచ్చి రేవ్ పార్టీ లు చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంకు చెందిన తేజ (పెడ్లర్) కిచెన్ బిజినెస్(28) కూకట్ పల్లిలోని ప్రగతి నగర్ లో నివాసం ఉంటూ పౌల్ట్రీ ఫార్మ్ బిజినెస్ చేసే విక్రమ్( ఫెడరల్), మన్నె నీలిమ ( ట్రాన్స్పోర్టర్ )(41) పురుషోత్తం రెడ్డి (36)(కస్టమర్) వైన్ మద్యం వ్యాపారి, భార్గవ్(321) (కస్టమర్) కలిసి రేవుపార్టీ ఏర్పాట్లు చేసుకున్నారు. తేజ, నీలిమ ఇద్దరు తూర్పు గోదావరికి చెందిన వీరిద్దరూ తరచూ బెంగళూరు, రాజమండ్రి, గోవాలను మాదకద్రవ్యాలు తీసుకొచ్చి నగరంలో సరఫరా చేసినట్లు డిసిపి తెలిపారు. విక్రమ్, తేజ, నీలిమ ఐటీ ఉద్యోగలని చెప్పిన డిసిపి ఆరుగురు రెగ్యులర్ గా డ్రగ్స్ వినియోగిస్తున్నారని వివరించారు. వారి వద్ద నుండి 22 గ్రాముల కోకెన్, డగ్స్ నింపిన టాబ్లెట్స్ 20 గ్రాములు, ఎండిఎంఏ 8 గ్రాములు డ్రగ్స్ ను. స్వాధీనం చేసుకున్నట్లు వినీత్ తెలిపారు.10 లక్షల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న చెప్పారు. 6గురిని అరెస్టు చేయగా రాహుల్ అనే వ్యక్తి పరరీలో ఉన్నట్లు డిసిపి తెలిపారు. ఈకార్యక్రమంలో మాదాపూర్ ఎసిపి సిహెచ్ శ్రీధర్, గచ్చిబౌలి సీఐ హబీబుల్లాఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతే మహా గణపతి

**మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం**


భక్తులకు మట్టి గణపతుల ప్రతిమలను అందజేసిన భీమ ప్రసన్న లక్ష్మీ



కొత్తకోట, ఆగస్టు 25(నమస్తే ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు భీమ ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ... వినాయక చవితిని అందరూ భక్తిశ్రద్ధలతో,ఆనందంగా,కోలాహలంగా జరుపుకోవాలన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను వినియోగించవద్దని పర్యావరణరహిత మట్టి వినాయకులను పూజించాలని తమ స్వంత ఖర్చులతో భీమ ప్రసన్న లక్ష్మీ మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు అందజేశారు . ఈ సందర్భంగా ఇటీవల వనపర్తి జిల్లా మహిళాసంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండూరు మంజుల ని మహిళలు అందరూ కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు భీమ ప్రభాకర్ ,కొత్తకోట పట్టణ అధ్యక్షులు భీమ చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ,వనపర్తి జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరు మంజుల పురుషోత్తం ,స్థానిక మహిళ సంఘం సభ్యులు జయలక్ష్మీ , రాధిక , విజయలక్ష్మీ , స్వర్ణలత , శాంత , లక్ష్మీ , జలజ , స్వాతి , రాజ్యాలక్ష్మీ , మంజుల , శైలజ తదితరులు పాల్గొన్నారు .

# కమీషన్ నిధులు విడుదల చేయాలని తహసిల్దార్‌కు రేషన్ డీలర్ల వినతి



అయిజ,ఆగస్టు25(నమస్తే ఉదయం) రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం అయిజ తహసీల్దార్ జ్యోతి కి అయిజ మండల రేషన్ డీలర్లు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు 5 నెలల నుండి కమీషన్ రావడంలేదని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కమీషన్ డబ్బులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే. రాములు, మండల అధ్యక్షుడు పెద్ద శీను, డీలర్లు మేకల చిన్న శీను, రంగు ప్రతాప్, నర్సన్ గౌడ్, భీమయ్య, హనుమంతు గౌడ్, మహేశ్వరి, రంగు శివ, రంగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ఐదు రోబోటిక్ కోర్సులో తక్షణ ప్రవేశాలు

**ఏటీసీ, ఐటిఐ ప్రిన్సిపాల్ రేణుక వెల్లడి.**

**10వ తరగతి పాసైతే సీటు ఇస్తామంటున్న అధికారులు**

బహదూర్ పుర, ఆగస్టు 25(నమస్తే ఉదయం) పాతబస్తీ ప్రభుత్వ ఐటిఐలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా మారో ఐదు రోబోటిక్స్ కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆయా కోర్సుల్లో ప్రవేశం పొందడానికి అర్హులని ఆమె చెప్పారు. వివిధ కేటగిరిలలో ఇప్పటికే సీట్లు పూర్తి స్థాయిలో భర్తీ కాగా, ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు రోబోటిక్స్ విభాగంలో వర్చువల్ అనాలసిస్ అండ్ డిజైనర్-ఎఫ్ఎం( ఫినిట్ ఎల్మెంట్ మేథడ్) (ఎన్ఎస్క్యూఎఫ్), ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్యాక్చరింగ్ టెక్నిషియన్, మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమిషన్ టెక్నిషియన్, ఆటో బాడి పెయింటింగ్ మెకానిక్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఆటో మెకానిక్ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఎస్.ఎస్.సి మెమో, టిసి, బదిలీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో నేరుగా జూపార్క్ సమీపంలోని మోచికాలనీ, తాడ్ బన్ లో గల టిటిఐకి వచ్చి సిబ్బంది సహకారంతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే సర్టిఫికెట్ల ధృవీకరణ అనంతరం అర్హులైన వారికి తక్షణ సీటు కేటాయింపు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఆటో ఎలక్ట్రిషియన్ విభాగంలో 40 సీట్లు, ఆటో పెయింటింగ్ కోర్సులో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె సోమవారం సాయంత్రం వెల్లడించారు.




# తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన మాజీ జడ్పీటీసీ**

**బాసు శ్యామల హనుమంతు నాయుడు**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25(నమస్తే ఉదయం)కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 42 శాతం బిసి రిజర్వేషన్లు వెంటనే అమలు చేసి, రాజ్యాంగం లో 9వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్లను చేర్చాలని విద్య,ఉద్యోగ,ఉపాది,రాజకీయ రంగాల్లో అమలు చేయాలి అని అఖిలపక్షం ప్రజా బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి బాసు శ్యామల సంఘీభావం తెలిపారు. అనంతరం బిటి ప్రకాష్ మండల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని అన్నారు.రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని,వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని అని మండిపడ్డారు.విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని,బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు.చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ రైతంగా పోరాట పురిటిగడ్డ తెలంగాణలో బిజెపి విభజన,విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజం అంగీకరించదు...రాష్ట్రంలోని బిజెపి నాయకులు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పై పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.మోసపురిత కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడి,తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు,గంజిపేట రాజు, మధుసూదన్ బాబు,ఆతుకూరి రెహమాన్,డి.శేఖర్ నాయుడు,ఆటో ముక్బల్, వెంకటేష్ నాయుడు,రజిని బాబు,మరియు వివిధ పార్టీ నాయకులు,అఖిలపక్షం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన బెన్స్ లోమ్

జనగాం, ఆగస్టు 25(నమస్తే ఉదయం) జనగాం జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ గా సోమవారం బెన్స్ లోమ్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.


నూతనంగా జిల్లా కు అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బెన్స్ లోమ్

# ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి

### 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేయకపోతే ఆందోళన బాట పడుతాం






గద్వాల టౌన్, ఆగస్టు 25(నమస్తే ఉదయం)పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు, ఆర్డీఓ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి, గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జున్ లకు రేషన్ డీలర్లు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ఐదు నెలల నుంచి రేషన్ డీలర్ల కమిషన్ ఇవ్వకపోవడంతో రేషన్ డీలర్ల కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, రూ.300 కమిషన్ ఇస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి గత ఐదు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్‌ను విడుదల చేసి రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ నెల 31లోపు పెండింగ్ కమిషన్ విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు నిసార్ బాషా, కోశాధికారి అబ్దుల్ కదిర్, జిల్లా జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కురువ రాముడు, ఉండవెల్లి మండల ప్రెసిడెంట్ రామాంజనేయులు, ధరూర్ మండల ప్రెసిడెంట్ వేమారెడ్డి, ఐజ మండల ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మల్దకల్ మండల ప్రెసిడెంట్ విజయభాస్కర్ రెడ్డి, కేడిదొడ్డి మండల ప్రెసిడెంట్ కృష్ణ, గట్టు మండల ప్రెసిడెంట్ ఉదయకాంత్, మనవపాడు మండల ప్రెసిడెంట్ అయ్యన్న, ఇటిక్యాల మండల ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి, ఎర్రవల్లి మండల ప్రెసిడెంట్ శేఖర్, అలంపూర్ మండల ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి మండల ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జిల్లా రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# కావూరి హిల్స్ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

### క్షేత్ర స్థాయిలో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఎండీ అశోక్ రెడ్డి





హైదరాబాద్, ఆగస్టు 25(నమస్తే ఉదయం) నగరంలోని దుర్గం చెరువు సమీపంలోని కావూరి హిల్స్ లో మురుగు నీటి సమస్యకు జలమండలి శాశ్వత పరిష్కారం చూపనుంది. వర్షం పడినప్పుడు ఇక్కడ సీవరేజీ ఓవర్ ఫ్లో వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇతర శాఖా అధికారులతో ఆ ప్రాంతాన్ని సోమవారం సందర్శించారు.ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి శాశ్వత పరిష్కరానికి జలమండలి, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. వరుస వర్షాల కారణంగా చెరువులోని నీటి మట్టం పూర్తి ట్యాంక్ లెవల్ (ఫ్టీూ) కు చేరుకోవడంతో డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో సమస్య ఏర్పడుతున్నట్టు అధికారులు ఎండీకి చెప్పారు. వర్షాల కారణంగా ఏర్పడిన డ్రైనేజీ ఓవర్‌ఫ్లోను అయన పరిశీలించారు. వెంటనే సీవరేజ్ లైన్ లను డి-సిల్టింగ్ చేసి మురుగుకు అడ్డకట్టు వేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రవాహం ఎక్కువగా ఉ ఒడడంతో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన విధంగా శాశ్వత పరిష్కరానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ అధికారులను ఆదేశించారు. మరోవైపు సమస్య పరిష్కారానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమీపంలోని భవణాలనుంచి ఉత్పన్నమయ్యే సీవరేజ్‌ను దుర్గం చెరువు ఎస్టీపీ ఐఎండి వద్ద అనుసంధానం చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.అలాగే వర్షపు నీటి కాల్వలో మురుగు చేరకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి పాయింట్లను గుర్తించి వర్షపు నీటి కాల్వ నుంచి సీవరేజ్ లైన్ ను వేరు చేసి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. దుర్గం చెరువు అవుట్ లెట్ వద్ద ఉన్న స్లూయిస్ వాల్వ్ లను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

### దుర్గం చెరువు ఎస్టీపీని సందర్శన

గతంలో ప్రారంభమైన దుర్గం చెరువు దగ్గర ఉన్న జలమండలి 7 ఎంఎల్డీల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు. మురుగునీరు శు ద్ధి ప్రక్రియను ఎండీ పరిశీలించారు. ఎస్టీపీల్లో ఇన్ లెట్, అవుట్ లెట్ ను పరిశీలించిన ఎండీ అనంతరం ఎస్టీపీ పర్యవేక్షణ ఆన్ లైన్ లో పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన స్కాడా రూమ్ ని సందర్శించి స్కాడా పనితీరు పరిశీలించి ఆన్ లైన్ లో అందుబాటులో ఉండే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జలమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ఎస్టీపీల పనితీరు, వస్తున్న ఇన్ ఫ్లో, శుద్ధి చేసిన నీటి నాణ్యత వివరాలు ఎప్పటికప్పుడు తెలిసేలా ప్రధాన కార్యాలయంలో డాష్ బోర్డు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీపీలో పరిసరాలను శుభ్రంగా ఉంచి అవకాశం ఉన్న చోట మొక్కలను పెంచి ఎస్టీపీ సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి సీజీఎమ్ లు పద్మజ, నారాయణ, జీఎంతో పాటు జలమండలి, జిహెచ్ఎంసి లేక్ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి



గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం

### అధికారులు సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలి

జనగామ, ఆగష్టు 25(నమస్తే ఉదయం): సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినాయక చతుర్థి సందర్భంగా ఈ నెల 27 నుండి సెప్టెంబర్ 6 వరకు పదకొండు రోజులపాటు ఉత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టేందుకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్షా లోమ్, పింకేష్ కుమార్, డిసిపి రాజ మహేంద్ర నాయక్ తో ఉ త్సవాల నిర్వహణపై కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శాంతియుత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ముందుగా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విధులను కేటాయించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు బారికేడ్స్ పటిష్టంగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలన్నారు.నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద పోలీస్ అధికారులు భద్రతను పెంచాలన్నారు. రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను సీసీ కెమెరాల తో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ,నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆర్‌డబి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని, ఇద్దరు డ్రైవర్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి,పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిరోజు చెత్త తరలింపు జరగాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స కొరకు శిబిరం ఏర్పాటు చేయాలని,అంబులెన్స్ ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాల ను నిమజ్జన ప్రాంతాలకు తరలించే వాహనాల పర్యవేక్షణ చేపట్టాలని ఆ ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రూట్ మ్యాప్ ను ముందుగా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ లు మూసివేయాలని ఆదేశించారు.మున్సిపల్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం తో సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ 20 మంది గజ ఈత గాళ్ళ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు డిసిపి రాజమహేంద్ర నాయక్ తెలిపారు.మండపాల వద్ద సి.సి.కెమెరాలు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్, ఏర్పాటు చేయించాలన్నారు షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎం.సి.పి నిఅమర్చుకోవాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. మంటపాల వద్ద డీ.జే సౌండ్లను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా కృషి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు .ఈ సమన్వయ సమావేశంలో జనగామ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్ డిఎస్ వెంకన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య డి.పి.ఓ. స్టేషన్ఘన్పూర్.ఏ.సి.పి. భీమ్ శర్మ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆర్ అండ్ బి ఈఈ స్వరూప, వైద్యశాఖ అధికారి మల్లికార్జున్ రావు వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులుతదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 25 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి లోని కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదినము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమారస్వామి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని, అంతేకాకుండా కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించడం, వారు ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించడం, వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బి ఆర్ ఎస్ నాయకులు రాజేష్ రాయి, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మట్టి వినాయకులను పూజించండి

### మట్టి వినాయక ప్రతిమలను పంచిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 25 (నమస్తే ఉదయం) పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన మట్టి వినాయక విగ్రహాలను డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉ పయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, లింగం, రాజుగౌడ్, అర్వరవి, సంపత్, ఎస్ఆర్ పి ఎ నాగేశ్వర నాయక్, ఎస్ఎఫ్ఏ మల్లేష్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేసిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 25 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మట్టి వినాయక విగ్రహాలు కాలనీలో ఉచితంగా అందజేయడానికి గణపతి ప్రతిమలను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి సూచించారు. సోమవారం వెల్ఫేర్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు, కార్యదర్శి, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, కాలనీవాసులకు వినాయక విగ్రహాలు అందజేశారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా కమిటీ సభ్యులు కాలనీవాసుల సహకారంతో నిర్వహిస్తున్నామని, కమిటీ సభ్యులు కాలనీవాసులు నాకు బలం వారే బలగం అని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఏ కార్యక్రమమైనా విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నానని, చెట్ల కొమ్మలు, విద్యుత్తు వైర్లు, కేబుల్ వైర్ కాలనీలో గణపతి నిమర్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసివేసామని అన్నారు.ఇందుకు సహకరిస్తున్న వివిధ ప్రభుత్వ అధికారులకు, పత్రిక సోదరులకు, కాలనీవాసులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపార్ను. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రరావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సుధాకర్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733